# ఏం కావాలి? ఎలా తెచ్చుకోవాలి?

"రచనకు ప్రయోజనం వుండాలి అంటారు!"

"లేకపోతే ఎందుకు రచనలు చెయ్యటం?"

"అయితే మీరు మీ కథల్లో యేది స్పష్టంగా తేల్చి చెప్పరేం?"

"చిన్నపిల్లల కథల్లోకిమల్లే ప్రతి కథలోనూ 'దురాశ దుఃఖానికే చేటు' అన్నట్లుగా నీతి తేలాలి అంటారు?"

"మరి తేలొద్దూ?"

"అక్కర్లేదు. ఒక నీతిని తేల్చి చెప్పేందానికంటే ఒక సంస్కారం, ఒక దృష్టి కలిగించటం ఉత్తమమం. అప్పుడు చదువరి తనంత తానే చాలా తేల్చుకోగలుగుతాడు"

"సంస్కారం కలిగించి ఊరుకుంటే సరిపోయిందీ? ఏం చేస్తే ఆ సంస్కారం ఆచరణలోకి వస్తుందో, ఏ విధానం అవలంబించాలో, అవన్నీ చెప్పొద్దూ!"

"ఆ పని వ్యాసం చేస్తుంది"